W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-7-2025





07

## ఆరోగ్యాన్ని చీల్చిన చీకటి చేతులు!

### రూ.22 లక్షల వైద్య పరికరాల మాయం

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సంచలనాత్మక ఘటన వెలుగులోకి వచ్చింది. కరోనా మహమ్మారి వేళ కేంద్ర ప్రభుత్వ నిధులతో కొన్న రెండు ఖరీదైన వెంటిలేటర్లు అదృశ్యమయ్యాయి. సుమారు రెండు నెలల క్రితమే ఈ చోరీ జరిగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, ఆలస్యంగా వెలుగులోకి రావడం, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం, లోపాలు ప్రజాస్వామ్య వ్యవస్థపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముందుగానే గుర్తించి, చర్యలు తీసుకోవాల్సిన సమయంలో శాంతంగా నిద్రపోయిన వైద్య, పరిపాలనా వ్యవస్థ ఇప్పుడు అవమాన భరితమవుతోంది.



02

## వాకింగ్‌లోనే వార్నింగ్

### అధికారులపై పొంగులేటి ఫైర్

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఉదయం అశ్వారావుపేట మున్సిపాలిటీలో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తో కలిసి పట్టణ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. మార్గమధ్యంలో కనిపించిన చెత్త, అపరిశుభ్రతపై అధికారులను నిలదీశారు. ఇలా చూస్తూ వదిలేస్తే కుదరదు అంటూ మున్సిపల్ అధికారులకు చురకలంటించారు. సెంట్రల్ లైటింగ్, రోడ్డు డివైడర్ పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశిస్తూ పనులు సకాలంలో పూర్తవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోడు భూముల్లో అల్లకల్లోలం

## ఫారెస్ట్-రైతుల ఘర్షణ, రాళ్లదాడి

## ప్రత్యామ్నాయ భూమిలేకే పోడు ఉద్యమం



08

ఖమ్మం, మహా

ఖమ్మం జిల్లాలో మళ్లీ అడవి తాలూకు అగ్గిపుల్లలు మండాయి. గురువారం కారేపల్లి మండలంలోని ఒక గ్రామ అడవి ప్రాంతం ఘర్షణావస్థకు నిలయమైంది. ఫారెస్ట్ శాఖ అధికారులు ఆక్రమణల తొలగింపు చర్యలకు దిగుతుండగా, పోడు రైతులు తమ గుడిసెలను కాపాడేందుకు ముందుకు వచ్చారు. మాటలు పదును పడ్డాయి, చేతులు నాటకం అయ్యాయి, చివరికి రాళ్లు నడి బీదిలో మాట్లాడిన ఘర్షణ కొనసాగింది. 2020లో అటవీ శాఖ అధికారుల హామీ ప్రకారం, పోడు భూములను స్వాధీనం చేసుకుని, ప్రత్యామ్నాయ భూమిని కేటాయిస్తామని చెప్పిన దాన్నిఅనుసరించి, 60 మంది రైతుల నుండి సుమారు 50 హెక్టార్ల భూమిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఐదేళ్లు గడిచినా కేటాయించిన భూమి చూపలేదు. వ్యవసాయమే జీవనాధారం అయిన ఈ పోడుదారులకు ఇప్పుడిప్పుడే భూమిలో విత్తనాలు వేసే సమయం. ఆకలి, నిస్సహాయత మధ్య పోడులో గుడిసెలు వేసుకున్నారు. అదే పోడు ఇప్పుడు మళ్లీ ఉద్రిక్తతకు కారణమైంది.

### మూడేళ్లుగా తిరుగుతున్న పోడు సమస్య

ఈ ఘర్షణ అనూహ్యమేమీ కాదు. గత మూడేళ్లుగా ఈ ప్రాంతంలో అడవి హక్కుల విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. 2020లో ప్రభుత్వం ఇచ్చిన హామీ తరువాత, ప్రతి వేసవికాలం వచ్చిందంటే పోడు రైతులు తాము పండించుకునే గడ్డకోసమే అడవిలోకి వెళ్లే పరిస్థితి. కానీ ఫారెస్ట్ శాఖ మాత్రం ప్రతి సంవత్సరం ప్లాంటేషన్ పేరుతో తమ అధికారాన్ని వినిపిస్తూ పోతుంది. ఎటూ కాదు - పూర్తిగా అధికారిక నిర్ణయం లేదు, ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు లేదు. రైతుల గుండెల్లో కరిగిపోతున్న ఈ నిరీక్షణ పోరాటంగా మారడం సహజమే.

### ప్రజాసంఘాల నేతలు రంగంలోకి..

ఘర్షణ సమాచారం అందుకున్న వెంటనే, ప్రజాసంఘాల నాయకులు కే. నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర్ శోభన్నాయక్ లు అక్కడికి చేరుకుని, ఇరు వర్గాలను శాంతిపరచే ప్రయత్నం చేశారు. కానీ, అధికారుల మొండితనంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమయ్యింది. స్థానిక ఎస్సై బీ. గోపి సంఘటన స్థలానికి చేరుకుని చర్చలు జరిపారు. రెండు రోజుల గడువు ఇచ్చారు. ఇంతవరకూ ప్రకాశవంతమైన పరిష్కారం కనబడటం లేదు. పోలీసుల సమన్వయంతో ఇరువర్గాలు తాత్కాలికంగా వెనక్కి తగ్గినా, సమస్య మాత్రం అక్కడే మిగిలిపోయింది.

# వాకింగ్‌లోనే వార్నింగ్

- అధికారులపై మంత్రి పొంగులేటి ఫైర్
- చెత్త, అపరిశుభ్రతపై మున్సిపల్ అధికారులకు గట్టి హెచ్చరిక
- దొంతికుంట చెరువుకు రింగ్‌బండ్ ప్రణాళిక - పార్కులతో అభివృద్ధి లక్ష్యం
- రహదారులు, విద్యుదీకరణ పనులను వేగవంతం చేయాలంటూ ఆదేశాలు




**అశ్వారావుపేట, జూలై 17, మహా:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఉదయం అశ్వారావుపేట మున్సిపాలిటీలో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తో కలిసి పట్టణ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. మార్గమధ్యంలో కనిపించిన చెత్త, అపరిశుభ్రతపై అధికారులను నిలదీశారు. ఇలా చూస్తూ వదిలేస్తే కుదరదు అంటూ మున్సిపల్ అధికారులకు చురకలంటించారు. సెంట్రల్ లైటింగ్, రోడ్డు డివైడర్ పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశిస్తూ౯ు% పనులు సకాలంలో పూర్తవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. దొంతికుంట చెరువు చుట్టూ చెత్త పేరుకున్న దృశ్యాలు మంత్రిని ఆగ్రహానికి గురి చేశాయి. ఇక్కడ చెత్త పారేసేవారికి జరిమానా తో పాటు కఠిన చర్యలు తీసుకోవాలి అని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. చెరువు చుట్టూ ఎనిమిది మీటర్ల వెడల్పుతో రింగ్‌బండ్ నిర్మించి, పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసి విశ్రాంతి కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికను ప్రకటించారు. ఇందుకు అవసరమైన ఖర్చుల అంచనా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ కార్యాలయంలో సర్టిఫికెట్ల జారీ కోసం కొంతమంది సిబ్బంది ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నారన్న సమాచారం తన దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన వ్యవహారమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందేనని తహసీల్దార్‌ను గట్టిగా హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా తీజ్ వేడుకలు



**నేలకొండపల్లి,జూలై 17 మహా:** మండలం లోని మంగాపురంతండా లో గురువారం తీజ్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే పండుగ సందర్భంగా గ్రామంలో ఆటా, పాటలతో సందడి చేశారు. డప్పు వాయిద్యాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా పండుగ ను జరుపుకున్నారు. ముగింపు సందర్భంగా నృత్యాలు చేస్తూ... నిమజ్జనం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజారాంపేట సొసైటీ చైర్మన్ బాలాజీ, మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, గ్రామ పెద్దలు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, తేజావత్ గిరి, మల్లిఖార్జున్, రామచంద్, కోటేశ్వరరావు, గోబ్రియా, శంకర్, తేజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 90 రోజుల పాటు మధ్యవర్తిత్వం డ్రైవ్



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 17 (మహా):** జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికి జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు 90 రోజులపాటు మధ్యవర్తిత్వం డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశం కోసం మీడియేషన్ అనే పేరుతో ఈ డ్రైవ్ ను నల్సార్, న్యూఢిల్లీ మరియు సుప్రీంకోర్టు యొక్క మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ సంయుక్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులకు డబ్బు, సమయం మరియు సత్వర న్యాయ పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.

## గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వీరబాబు



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 17 (మహా): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పసుపులేటి వీరబాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా, పలు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్యకలాపాల ఇన్చార్జిగా, కొత్తగూడెం ములుగు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బాధ్యునిగా, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడినిగా పేరున్న ఆయనను గ్రంథాలయ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కరుణ కుమారి ఆయనకు పుష్పగుచ్చాన్ని అందించి ఘన స్వాగతం పలకడం తో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకులు జి. మణి మృదుల, నాగన్న, మధుబాబు అశ్వరావుపేట నియోజకవర్గ బీసీ సంఘం యువజన అధ్యక్షులు పల్లె వరప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జల్లారపు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద బీమా సొమ్ము చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, మహా:** ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన ఖమ్మం యూనిట్ కు చెందిన హెూంగార్డు గంటా నరేష్ కుమార్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము 38 లక్షల రూపాయల చెక్కును ఆయన భార్య నాగరాణికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ సురేష్, హెూంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. బంక శ్రీను, వెంకటేశ్వర్లు,డి రవిబాబు, సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,పలకలు వితరణ

**ముదిగొండ జూలై 17 మహా:** మండలపరిధిలో ముదిగొండ గ్రామపంచాయతీ శివారి మండల ప్రజాపరిషత్ రాఘవపురం పాఠశాల విద్యార్థులకు గోకర కౌశిక్ గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవా దృక్పథంతో విద్యార్థుల కోసం ఆయన తాత బుర్ర ధర్మయ్య గౌడ్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులతోపాటు,అంగన్వాడి పిల్లలు, వికలాంగుల భవిత కేంద్రంలోని చిన్నారులకు స్కూల్ బ్యాగులు,పలకలు వితరణగా గురువారం అందజేశారు. ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి డి రమణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ"పిల్లల విద్యా అభివృద్ధికి, ఈవిధమైన సహకారం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటాయన్నారు.పలకలు,స్కూల్ బ్యాగులు వితరణగా అందజేసిన కౌశిక్ గౌడ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంక గురవయ్య అభినందించారు. ఉపాధ్యాయులు,ప్రత్యేక ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు,గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 17 (మహా):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచినపేట గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఇండ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో సుమారుగా 4 వేల రూపాయల విలువ గల గుడుంబాను, 15 వేల రూపాయల విలువ గల మద్యం బాటిళ్లను, 3 వేల 5 వందల రూపాయల విలువ గల గుట్కాలను సీజ్ చేయడం జరిగిందని డిఎస్పీ వెల్లడించారు. సరిగ్గా పత్రాలు లేని 65 వాహనాలకు 8 వేల 9 వందల రూపాయల జరిమానాను విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వం నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# పిహెచ్సి వైద్యాధికారి అధికారి డాక్టర్ అరుణాదేవి



**ముదిగొండ జూలై 17 మహా:** వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి కళావతిబాయి ఆదేశాల మేరకు పిహెచ్సి ఆధ్వర్యంలో మండలపరిధిలో న్యూలక్ష్మీపురం మేడేపల్లి,చిరుమర్రి, కట్టకూరు,ముదిగొండ పారిశ్రామిక ప్రాంతాలలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి,పలు రకాల వ్యాధులకు మాత్రలను ఉచితంగా అందజేశారు.

## ఆకస్మికంగా భోజనాన్ని పరిశీలించిన

# మంత్రి పొంగులేటి

**దమ్మపేట ,జూలై 17 మహా :** మండలంలోని అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ను రాష్ట్ర రెవిన్యూ ,గృహ ,పౌరసంబంధాల సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం రాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాల లో విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విదంగా పాఠశాల లో విద్యార్థుల తో కొద్ది సేపు ముచ్చటించారు. మెనూ తదితర అంశాలపై ,వాటర్ ప్లాంట్ విషయమై ఆరా తీశారు. పాఠశాల లో



ఉపాధ్యాయ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేందుకు వారికి క్వార్టర్స్ నిర్మాణానికి అవసరమైన ప్రణాలికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. క్వార్టర్స్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. గత విద్యాసంవత్సరానికి పదవ తరగతి లో వందశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల లో ఐటిడిఎ ద్వారా మంజూరు చేసిన టేబుల్ టెన్నిస్ ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి ప్రారంభించారు. ఐటిడిఎ పి.వో రాహుల్ విద్యార్థుల కు వండిన వంటలను స్వయంగా స్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తో పాటు ఏటిడివో చంద్రమోహన్ ,పాఠశాల ప్రాధాన ఉపాధ్యాయులు శారద ,పిఇడి గోపాలరావు ,పిఇటి నాగమణి ,ఉపాధ్యాయ సిబ్బంది ,ఏయంసి చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌తో ప్రధాని మోడీ నరమేధం

**ముదిగొండ జూలై 17 మహా:** కార్పొరేట్ శక్తులు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తూ ఆపరేషన్ కగార్ తో ప్రధాని మోడీ నరమేధం చేస్తున్నాడని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కమిటీ సభ్యులు,రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు భాగం హేమంతరావు విమర్శించారు. సిపిఐ మండల 11వ మహాసభ కమ్యూనిస్టు పార్టీ యోధులు,అమరవీరులు (యరమనేని వెంకటనరసయ్య,రాజమ్మల ప్రాంగణంలో) ముదిగొండ నవతేజ ఫంక్షన్ హాల్ లో ఆపార్టీ సీనియర్ నాయకులు



పయ్యావుల లింగయ్య, ఇరుకు వెంకటమ్మ,గంగాధర తిరపయ్య అధ్యక్షతన గురువారం జరిగింది.ఈమహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మావోయిస్టులను ఏరువేత పేరుతో హత్య చేయటం ద్వారా మావోయిజం సమిసిపోదన్నారు.కోర్టులు,చట్టాలను అనుసరించాలన్నారు.భారతదేశంలో 545 మంది ప్రజాప్రతినిధులు ఉండగా 342 మంది బహుళ జాతి సంస్థలకు అధిపతిలుగా ఉన్నారన్నారు. ఆపరేషన్ కగార్ ను బిజెపి ప్రభుత్వం నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,జిల్లా నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి,మహమ్మద్ సలాం,కొండపర్తి గోవిందరావు,ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ,ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్ రావు,నాయకులు అజ్మీర్ రామ్మూర్తి,పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**ముదిగొండ జూలై 17 మహా:** పిఆర్టియు ఆధ్వర్యంలో ముదిగొండ ప్రాథమిక,హైస్కూల్ లలో ఉపాధ్యాయ సంఘం నాయకులు క్షేత్రస్థాయిలో సందర్శించి గురువారం సభ్యత్వము నమోదుతోపాటు, జనరల్ ఫండ్ క్యాంపియన్ నిర్వహించారు.ఈసందర్భంగా పిఆర్టియ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల



పరిష్కారానికి సమిష్టిగా ఉద్యమించాలన్నారు.స్కూల్ అసిస్టెంట్ల నుండి పిజిఎస్ హెచ్ఎంలకు ప్రమోషన్స్ ఇచ్చే ముందు బదిలీలు చేపట్టాలన్నారు.ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న హెచ్ఎం పోస్టులను భర్తీ చేయాలన్నారు.ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు.ఎల్ ఎఫ్ఎల్ హెచ్ఎంలకు అనుమతి ఇవ్వాలని,ప్రతి నెల ఉపాధ్యాయ,ఉద్యోగ బిల్లులకు ప్రభుత్వము రూ 700 కోట్లు ఇవ్వాలని రంగారావు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పిఆర్టియ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ అమృత కుమార్, మండల అధ్యక్షకార్యదర్శి బంక గురవయ్య, నంద్యాల సాంబశివరావు జిల్లా,మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అర్హులందరికీ రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం
- సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు
- సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి





**సత్తుపల్లి, మహా:** మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితితో పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, గురువారం సత్తుపల్లి లోని రాణి ఈవెంట్ ఫంక్షన్ హాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని, కదం తొక్కి, పెద్దఎత్తున మహిళలు సంబరాలకు వచ్చారని, అందరి దీవెనలు, ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలలు పూర్తి చేసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆరా కొరా మంచి పనులను కొనసాగిస్తూ, ప్రజల కోరికలు తీరుస్తూ, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందుకు వెళు తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని, ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, మహిళల కోసం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ లబ్దిని 10 లక్షలకు పెంచామని మంత్రి అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో జయశ్రీ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సత్తుపల్లి నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**నేలకొండపల్లి, జూలై 17 మహా :** మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. కూసుమంచిలో జరిగే మహిళా శక్తి సంబరాలకు మండలం నుంచి తరలివెళ్తున్న మహిళల ర్యాలీ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం అందించే రుణాలతో ఆర్థికాస్వాలంభన తో ముందుకు సాగాలని ' సూచించారు. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు.



జిల్లాలోనే మండలం సమాఖ్య సంఘాలు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సి. హెచ్. శివ, ఐకేపీ ఏపీవో రాయల శ్రీనివాసరావు, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఐకేపీ సీసీ లు పెద్దపాక వెంకటేశ్వరరావు, మధర్ థెరిస్సా పాల్గొన్నారు.

# సమస్యల నిలయంగా సింగరేణి గ్రామం

**కారేపల్లి ,మహా:** పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా ఉంది సింగరేణి గ్రామ పరిస్థితి.. పారిశ్రామిక రంగంలోనే ప్రతిష్టాత్మకమైన సింగరేణి కాలరీస్ బొగ్గు గనులకు పుట్టినిల్లయిన సింగరేణి గ్రామం అనేక సమస్యలతో సతమతమవుతుంది. పుట్టినింటిని సింగరేణి సంస్థ ఏనాడో మర్చిపోయింది.. బాగోగులు చూడాల్సిన అధికార యంత్రాంగం కూడా ఈ గ్రామం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండల కేంద్రంలోని సింగరేణి గ్రామపంచాయతీ లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందంటే ఇక్కడి పంచాయతీ కార్యదర్శి పని తీరు ఎలా ఉందో స్పష్టం అవుతుంది. అందరూ మండల స్థాయి అధికారులు, వారి కార్యాలయాలు ఉండే గ్రామపంచాయతీ సమస్యలతో సతమవుతమవుతుందంటే స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ప్రజల అవస్థలు వర్ణనాతీతం. కారేపల్లి బస్టాండ్ సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా డివైడర్ పై పెరిగిన సర్కారు తుమ్మ చెట్టును తొలగించడానికి పంచాయతీ సిబ్బందికి ఆరు నెలలు పట్టిందంటే అది కూడా రెండు ప్రధాన పత్రికల్లో వార్తలు రాసిన తర్వాత తొలగించారంటే ఇక్కడి సెక్రటరీ పనితీరు ఎలా ఉందో తెలుస్తోంది. గ్రామంలో ఏ వీధిలో చూసిన పారిశుధ్య సమస్య దర్శనమిస్తుంది. బొడ్రాయి బజారు, రజక



వీధి, శివాలయం వీధి, తో పాటు మిగతా వీధులన్నీ కూడా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక పూడిపోయిన మట్టిని కూడా తొలగించకపోవడంతో ఎక్కడి మురికి నీరు అక్కడే ఆగి దోమలు నిలయాలుగా మారాయి. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శి వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతోపాటు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పంచాయతీ కార్యదర్శి విధులను పట్టించుకోకపోవడంతో ఆడింది ఆట పాడిందే పాటగా వారు విధులు నిర్వహిస్తున్నారు. డ్యూటీ కి వచ్చిన సింగరేణి పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా మండల పరిషత్ కార్యాలయంలోనే కాలం వెళ్లబుచ్చుతూ గ్రామ సమస్యలన్నీ గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పర్యవేక్షణ జరపాల్సిన ప్రత్యేక అధికారులతో మంచి సంబంధాలు పెట్టుకుని వారి చుట్టూ ఉండి వారు చెప్పిన పని చేస్తే చాలు పంచాయతీ పనులు పట్టించుకోకపోయినా పర్వాలేదు అనే భావనతో కార్యదర్శి ఉన్నారనే భావన ప్రజల్లో వ్యక్తం అవుతుంది.

# గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామంలో ఆదివాసీ గిరిజనులపై ఫారెస్టు అధికారుల దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇది పూర్తిగా అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం దాడిగా తెలుస్తుందని, గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు ఆదివాసీ గిరిజనులకు 4 లక్షల ఎకరాలకు పైగా పోడు భూముల పట్టాలు ఇచ్చిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం అయితే గిరిజనుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిపై ఎస్టీ కమిషనర్, మానవ హక్కుల కమిషన్, గవర్నర్కు త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# రైతులకు యూరియా కొరతను నివారించాలని తహసిల్దార్‌కి వినతి పత్రం



**టేకులపల్లి - మహా :** రైతులు యూరియా కట్టల కోసం ఎదురుచూస్తున్నారని యూరియా లేకపోవడంతో పంటలు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావు నువ్వు మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతు అరా కోర కాలాలతో ఇబ్బందులు పడుతున్నాడని వారన్నారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఒకపక్క పంట వేయడానికి సరైన మందులు కనీసం యూరియా కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు యూరియా కోసం కుటుంబంతో సహా తెల్లవారుజామునే యూరియా కోసం క్యూలో నిలబడి నిద్రాహారాలు మాని ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి



**ఖమ్మం, మహా:** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 175 లక్షలతో రైల్వే స్టేషన్ దగ్గర్లో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోడుదారులపై కేసు



**కారేపల్లి, మహా:** మాణిక్యారంఎర్రబోడు ఊటవాగు పోడు లో బుధవారం జరిగిన ఘటనపై కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ శిల్ప పిర్యాదు మేరకు సీపీఐ(ఎం), పోడుదారులు, 16 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.గోపి తెలిపారు.

## కోటమైసమ్మ జాతర దుకాణాల

# వేలం పోటా పోటి

**కారేపల్లి, మహా :** దసరా సందర్భంగా జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు దేవదాయశాఖ గురువారం వేలం పాటలు నిర్వహించింది. ఈ వేలం పాటలో పాటదారులు పోటికి వచ్చి వేలం పాటను పెంచేయటంతో అలయానికి వేలం ఆదాయం పెరిగింది. ఆలయం చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, దేవాదాయ పర్యవేక్షణ ఆధికారి ఈఎల్‌వీ వెంకట్రావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో పాటలను ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. కొబ్బరికాయల దుకాణం వేలం వాయిదా పడగా మిగతా 5 అంశాలకు సంబంధించి నిర్వహించిన వేలం గత ఏడాది కంటే 3లక్షలకు పైగా ఆదాయం లభించింది. దసరా సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ వరకు 11రోజులు జరిగే జాతరలో మిఠాయిలు అమ్ముకునే లైసెన్స్ హక్కులు రూ.నన్నెబోయిన మల్లయ్య రూ.2.10 లక్షలకు దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పలు ప్రోగు హక్కులను రూ.1.81 లక్షలకు కే.త్రిమూర్తులు, ఐస్ అమ్ముకొను లైసెన్స్ హక్కు రూ. 36,500 కు బి. లక్ష్మీ దక్కించుకున్నారు. పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు రూ. 72 వేలకు నాగరాజు కైవసం చేసుకున్నారు. లడ్డు పులిహోరలకు అమ్మకాలకు రూ.1.51 లక్షలకు రంజిత్‌లకు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డు పులిహోర హక్కుల కోసం ఎవరు ముందుకు రాకపోవడంతో అధికారులు వాయిదా వేశారు.

# యూరియా కొరతను నివారించాలి



**మహా భద్రాచలం:** పంట వేసి వర్షాల కోసం ఎదురు చూడాల్సిన రైతులు విత్తనాలు వేసి యూరియా కట్టల కోసం ఎదురుచూస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు.గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి, కోటక్క, సుభద్ర,కప్పల సూర్యకాంతం, కోట నాగమణి,సాయం రాజమ్మ,శ్రీదేవి సమ్మక్క, సునీత హేమలత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కారేపల్లి, మహా :** మోటర్ సైకిల్ ను పెట్రోల్ ట్యాంకర్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం కారేపల్లి మండలం కొమ్ముగూడెం స్టేజీ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కామేపల్లి మండలం మద్దులపల్లికి చెందిన దుగ్గి సూర్యనారాయణ(52) ఇల్లందు నుండి మద్దులపల్లికి మోటర్ సైకిల్‌పై వెళ్తున్నాడు. ఖమ్మం నుండి ఇల్లందు వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ ఎదురుగా ఢీకొనటంతో సూర్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై కారేపల్లి ఎస్సై బి.గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సిపిఎం పోటీ



**కూసుమంచి, మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో జడ్పిటిసి ఎంపీటీసీ, సర్పంచుల అన్ని స్థానాలలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు( సిపిఐఎం) పోటీ చేస్తుందని సిపిఎం నాయకులు, కార్యకర్తలు,ఎన్నికలకు సిద్ధం కావాలని సిపిఎం పాలేరు నియోజకవర్గ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... పోరాటాల పురిటిగడ్డ పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేయటం ఖాయమని, ప్రజలు కూడా.. ప్రజల కోసం పనిచేసే నాయకుల్ని కోరుకుంటున్నారని, నిత్యం ప్రజా సమస్యల కోసం ప్రజల తరఫున పోరాడే జెండా సిపిఎం అని తెలిపారు. సిపిఎం పార్టీ నియోజకవర్గంలోని జడ్పీటీసీ ,ఎంపీటీసీ, సర్పంచులు, వార్డు సభ్యులతో సహా అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నామని, ఇందుకుగాను కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లెల సన్మతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ డివిజన్ కమిటీ సభ్యులు బిక్కసాని గంగాధర్ ఎడవల్లి రమణరెడ్డి,శీలం గురుమూర్తి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సీతారాంపురంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



కారేపల్లి, మహా : కారేపల్లి మండలం సీతారాంపురంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, కోటమైసమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావులు ఇందరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరమన్నారు. పదేండ్లు ఏండ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి వారి కలలు సాకారం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చరణ్, కాంగ్రెస్ నాయకులు గుండ్ల జగన్నాధం, అజ్మీర ఈర్య, సుడిగాలి ఉపేందర్, విష్ణు, సురేందర్‌రెడ్డి, చావా శ్రీనివాసరావు, ఉప్పునూరి పద్మ, పోట్లకాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీ

**ఖమ్మం, మహా:** ఖమ్మం పట్టణంలోని ప్రధాన రవాణా కేంద్రాలైన పాత బస్టాండ్, కొత్త బస్టాండ్‌లను గురువారం ఉదయం కరీంనగర్ జోన్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తన పర్యటనలో ఆయన అనేక కీలక అంశాలపై దృష్టిసారించారు. ముఖ్యంగా బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న దుకాణాల్లో వస్తువుల అమ్మకాల్లో ఎంఆర్‌పీ ధరల అమలును సున్నితంగా పరిశీలించారు. వారిని అనుసరిస్తూ డిపో మేనేజర్ పి. దినేష్ కుమార్, స్టేషన్ మేనేజర్లు, విజిలెన్స్ మరియు సెక్యూరిటీ సిబ్బంది కూడ పాల్గొన్నారు. కొన్ని దుకాణాల్లో ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువ ధరకు నీళ్లు, తినుబండారాలు అమ్ముతున్నట్లు అనుమానాలు వ్యక్తమవగా, సంబంధిత విక్రేతలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# పేద మహిళలపై దాడి అమానుషం

- సభ్య సమాజం తలదించుకునేలా ఫారెస్టు దాడులు
- బూతులుతిట్టి జుట్టుపట్టిలాగి కొట్టారు- బాధితులు
- బాధితులను పరామర్శించిన గిరిజన సంఘం నేతలు
- ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి గిరిజన సంఘ





**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మాణిక్యారరావుఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ మహిళ పోడుదారులపై ఫారెస్టు అధికారుల దాడి అమానుషమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్ అన్నారు. ఫారెస్టు అధికారుల దాడుల బాధితులను గురువారం గిరిజన సంఘం నాయకులు పరామర్శించారు. పోడు జరిగిన ఘర్షణపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్టు సెక్షన్ అఫీసర్ చక్రవతి తమను బూతులు తిట్టారని, పోడు మీ అయ్య జాగిరా...చెప్పరాని మాటలు అన్నారని, ప్రయివేటు భాగాలపై చేసివేస్తూ నెట్టి, జుట్టు పట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడులో సగం ప్లాంటేషన్ కు సగం సాగుచేసుకోవచ్చు అనే ఒప్పందంతో తమ సాగు పోడును ప్లాంటేషన్ ఇచ్చామని ప్లాంటేషన్ వేసిన తర్వాత తమను పట్టించుకోలేదన్నారు.తమ భుక్తిని లాక్కొని తమపైనే దాడులకు దిగుతున్నారన్నారు. ఎఫ్‌డీవో తో చర్చించిన గిరిజన సంఘం నేతలు మహిళ పోడుదారులపై మగ ఫారెస్టు అధికారుల దాడులపై ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌తో గిరిజన సంఘం నాయకులు మాట్లాడారు. కారేపల్లి ఎఫ్ఆర్వో కార్యాలయంలో రేంజర్ పీ.ఏపాప్రొడిటర్స్‌తో చర్చించారు. ఫారెస్టు దాడులను గిరిజన సంఘం నాయకులు నిరసించారు. సమస్య పరిష్కారం దిశగా కాకుండా కొందరు అధికారులు జఠిలం చేసే విధంగా దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏ అధికారంతో పోడుదారులపై దాడులు చేస్తారని ప్రశ్నించారు. అనంతరం ఫోనులో ఎఫ్‌డీవో తో గిరిజన సంఘం నేత రమావత్ శ్రీరాంనాయక్ మాట్లాడారు. మహిళలపై దాడి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్చలకు పిలిచి అకారణంగా రెచ్చకొట్టుడు, దాడులకు పాల్పడటంతో ఏమిటని ప్రశ్నించారు. పోడుదారులకు ఒప్పదం ప్రకారం న్యాయం చేయాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అటవిక చర్యలపై కమీషన్లు, గవర్నర్‌కు పిర్యాదు చేస్తాం మహిళలని చూడకుండా ఇష్టం వచ్చినట్లు అటవిక దాడులకు పాల్పడిన ఫారెస్టు అధికారులపై ఎస్టీ కమీషన్, మానవహక్కుల కమీషన్, మహిళ కమీషన్ తోపాటు గవర్నర్‌కు పిర్యాదు చేయనున్నట్లు గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం లు అన్నారు. కారేపల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ పోడుదారులపై ఎలాంటి దాడులు చేయబోమని మంత్రి సీతక్క తెల్పిన అధికారులు అతి ఉత్సహంతో ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్లాంటేషన్ ప్రాంతంలో పోడు సాగుస్తున్న వారిపై 2003, 2022 సంవత్సరాలలోనే కేసుసైతం నమోద్కెనాయన్నారు. ఆ పోడు బాధితులదేనని ఎఫ్ఆర్‌సీ కమిటీ సైతం సర్వే చేసిందన్నారు. మాణిక్యారం%-% ఎర్రబోడు పోడుదారులపై దాడుల విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకవెళ్లనున్నట్లు తెలిపారు. పోలీసులు కూడా అధికారుల పక్షం వహించవద్దన్నారు. దాడులపై ముందు పిర్యాదు చేసిన బాధితుల పిర్యాదుపై కాకుండా, ఫారెస్టు వారు ఇచ్చిన పిర్యాదుపై కేసులు పెట్టం న్యాయం కాదన్నారు. పక్షపాతం లేకుండా వ్యవహరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్‌సింగ్, అదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, గిరిజన సంఘం నాయకులు బాదావత్ శ్రీను, భూక్యా కృష్ణనాయక్, అజ్మీర శోభన్‌నాయక్, లావుడ్యా రవి, గుగులోత్ నాగేశ్వరరావు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, ఐద్వా మండల కార్యదర్శి కే.ఉమావతి తదితరులు పాల్గన్నారు.

## భద్రాద్రికు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు' మరియు 'ఓపెన్ సోర్స్ జిఐఎస్ కోహార్ట్ అవార్డు'

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 17 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగానికి ప్రతినిధిగా, జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ ఈ రోజు ఐఐటి బాంబేలో నిర్వహించిన 'ఓపెన్ సోర్స్ జిఐఎస్ డే'లో 'నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు' మరియు లిఓపెన్ సోర్స్ జిఐఎస్ కోహార్ట్ అవార్డు లను అందుకున్నారు. ఈ అవార్డులను ఇస్రో మాజీ చైర్మన్ ఏ.ఎస్. కిరణ్ కుమార్ ప్రదానం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామీణ సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుని, జియోస్పేషియల్ టెక్నాలజీ నిపుణులతో కలిసి భారతదేశంలో నిర్వహించిన మొట్టమొదటి 'ఓపెన్ సోర్స్ జిఐఎస్ సదస్సు' నిర్వహణకు గాను, అలాగే జిల్లాలోని వివిధ సమస్యలకు సంబంధించి ఓపెన్ సోర్స్ జియోస్పేషియల్ టెక్నాలజీ ద్వారా జిల్లా విద్యార్థులు, అధికారులు భాగస్వాములుగా పాల్గొని, మన జిల్లా సమస్యలను లోకల్ స్థాయిలో పరిష్కరించే విధంగా కృషి చేసినందుకు ఈ రెండు అవార్డులు లభించాయి. జిల్లా స్థాయిలో జిఐఎస్ ఆధారిత వ్యవస్థలను ప్రతిష్టాత్మకంగా



ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారంలో జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పినందుకు ఈ గుర్తింపు లభించింది. గోదావరి వరదల సమయంలో ఫ్లడ్ ప్రిడిక్షన్, గ్రామీణ స్థాయిలో జిఐఎస్ స్కిల్లింగ్, విభిన్న శాఖల డేటాను భౌగోళిక సమాచారంతో అనుసంధానం చేసి నిర్ణయాలు తీసుకునే విధానాలను జిల్లా యంత్రాంగం ముందుండి అమలు చేసింది.

భారతదేశంలో మొట్టమొదటి "ఓపెన్ సోర్స్ జిఐఎస్ కోహార్ట్" ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసి, ఐఐటి బాంబే ఫోస్సీ జిఐఎస్ సహకారంతో క్యూజిఐఎస్ వినియోగాన్ని గ్రామీణ సమస్యల పరిష్కారానికి ప్రాక్టికల్‌గా నేర్పడంలో జిల్లా నేతృత్వం వహించింది. గోదావరి వరదల ముందు ముంపు గ్రామాల గుర్తింపు, పిహెచ్ సి పరిధిలో విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ, పత్తి రైతులను మునగ సాగు వైపు మారుస్తూ రైతులను స్వయం సమృద్ధి వైపు నడిపించే ప్రయత్నాలు జిల్లాలో కొనసాగుతున్నాయి.

అవార్డు అందుకున్న సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భౌగోళికంగా తెలంగాణలో అతిపెద్ద జిల్లా, 35 శాతం గిరిజన జనాభాతో విస్తరించిన జిల్లా. గిరిజనుల విలువైన సంస్కృతి కలిసికట్టుగా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే మార్గాన్ని చూపిస్తోంది.

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ దృఢ సంకల్పం**

**కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు**

**5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు**

**పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి.**



కూసుమంచి,మహా : మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఏ దిశగా దృఢ సంకల్పం తో ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో తల్లికి కొడుకుకి ఉన్న అవినాభావ సంబంధం నాకు ఉందన్నారు. మీ దీవెనలతో 18 నెలల క్రితం ఇక్కడి నుంచి కనివివి ఎరుగని మెజారిటీ తో నన్ను గెలిపించారన్నారు. రావణాసుర పరిపాలన వద్దు అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారన్నారు. పేదోడికి భరోసా ఇవ్వడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని, కానీ పేదవాడి పక్షపాతిగా ఈ 18 నెలల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. పేదవాడి పక్షపాతిగా ఎలా నడుచుకుంటున్నమో చెప్పడానికే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని మంత్రి అన్నారు. రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ప్రారంభించుకున్నామన్నారు. 5 లక్షల 65 వేల కొత్త రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇస్తుందని, 16 లక్షల మంది పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం పదేళ్ళలో 90 వేల ఇండ్లు మంజూరు చేసి, 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిందని, మిగతా 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అంటే సగటున గడిచిన పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం హయంలో ఏడాదికి కేవలం 6 వేల ఇళ్లు మాత్రమే పేదలకు ఇచ్చారన్నారు. ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాబోవు మూడు విడతల్లోనూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ కూడా ఇల్లు రాలేదని అభద్రతకు లోను కావొద్దన్నారు. పాలేరు నా ఇల్లు ప్రతీ ఒకరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఆర్టీసీ అద్దె బస్సుల బాధ్యత నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇవ్వాలన్నదే మన ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. మహిళా సంఘాల నుంచే ఆడబిడ్డలు ఇందిరమ్మ ఇళ్లు కట్టు కోవడానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.

# ముందు అన్యమతస్థులకు ఇచ్చిన భూమిని స్వాదీనం చేసుకోండి



మహా భద్రాచలం: వివాదాస్పదంగా ఉన్న భద్రాద్రి రామాలయం భూములను ఆనందాశ్రమ పీఠాధిపతి, సాధు పరిషత్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ పరిశీలించారు. అనంతరం పురుషోత్తమపట్నం గ్రామస్థులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేవాదాయ శాఖ అధికారులు నిత్యం రామున్ని దూషించే అన్యమతస్థులకు 12 ఎకరాలు రామాలయ భూమిని ఎలా కేటాయించారని ప్రశ్నించారు. ముందుగా ఆ భూమిని రామాలయం అధికారులు స్వాదీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర, తెలంగాణా ప్రభుత్వాలతో సాదుపరిషత్ మాట్లాడి సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. దేవాదాయ శాఖ అధికారులు, పురుషోత్తమపట్నం రైతులతో కమిటీలు వేసి సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, అంతే గాని అధికార దర్పంతో రైతులపై దాడులు నిర్వహిస్తే సాధు పరిషత్ చూస్తూ ఊరుకోదని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సాదుపరిషత్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ వ్యాఖ్యలను పలువురు స్వాగతిస్తున్నారు.ముందుగా స్వామీజీ భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న అనంతరం పురుషోత్తమపట్నం వెళ్లారు. అక్కడ గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# నేడు కేటీఆర్ ఖమ్మం పర్యటన

ఖమ్మం, మహా: ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు (కేటీఆర్) ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని ఖమ్మం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర (అవిక) బుధవారం వెల్లడించారు. కేటీఆర్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను వివరించారు. కేటీఆర్ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. అనంతరం కవిరాజునగర్‌లోని మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయనకు నివాళులర్పిస్తారు. మదన్ లాల్ ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించి ధైర్యం చెబుతారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తారు. తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం వెళ్లి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును పరామర్శిస్తారు. కాంతారావు ఇటీవల అనారోగ్యానికి లోనైన నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని కేటీఆర్ వ్యక్తిగతంగా అడిగి తెలుసుకోనున్నారు. పార్టీ శ్రేణుల్లో సమన్వయం, మద్దతు కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ పరామర్శలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ఈ పర్యటన నేపథ్యంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కేటీఆర్‌ను స్వాగతించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పార్టీ పునఃఘటన, నాయకత్వ స్థాయిలో మార్పుల నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీలో నూతనోత్సాహం నింపేందుకు, శ్రేణులకు దిశానిర్దేశం చేయడానికి కేటీఆర్ ఈ పర్యటన వేదిక అవుతుందని నేతలు భావిస్తున్నారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన బీసీ నాయకులు

ఖమ్మం, మహా: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.బీసీ నాయకుడు చెరుకు మణికంఠ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త తదితరులు ఎంపీ రవిచంద్రను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.





# ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం సిటీ, మహా: ఖమ్మం నగర కూరగాయల మార్కెట్‌లో రిటైల్ వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వ్యాపారుల సంఘం అధ్యక్షుడు, ఇంటక్ నగర ఉపాధ్యక్షుడు ఎం.డి. ఫజల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమ్మేళనానికి ఇంటక్ నగర అధ్యక్షుడు నరాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షత వహించారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను జిల్లా మహాసభలు ఆహ్వానించిన టియుడబ్ల్యుజె ఐజెయు జర్నలిస్టులు

వైరా, మహా: ఈనెల 24న వైరాలో శబరి గార్డెన్ లో జరిగే టి యు డబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభలకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను వైరా జర్నలిస్టులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున రావు ,ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమందల విజయ్, నల్లమోతు శ్రీనివాసరావు సత్తేనపల్లి లక్ష్మాచారి,శ్ ,అక్కిశెట్టి రవితేజ, రేచర్ల నాగరాజు ప్రశాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు



07
FOLLOW: @ANNTELUGU
18-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఆరోగ్యాన్ని చీల్చిన చీకటి చేతులు!

## ఖమ్మం ఆసుపత్రిలో రూ.22 లక్షల వైద్య పరికరాల మాయం

## మాయమైన మెషిన్లు - మూగబోయిన వ్యవస్థ!



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సంచలనాత్మక ఘటన వెలుగులోకి వచ్చింది. కరోనా మహమ్మారి వేళ కేంద్ర ప్రభుత్వ నిధులతో కొన్న రెండు ఖరీదైన వెంటిలేటర్లు అదృశ్యమయ్యాయి. సుమారు రెండు నెలల క్రితమే ఈ చోరీ జరిగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, ఆలస్యంగా వెలుగులోకి రావడం, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం, లోపాలు ప్రజాస్వామ్య వ్యవస్థపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముందుగానే గుర్తించి, చర్యలు తీసుకోవాల్సిన సమయంలో శాంతంగా నిద్రపోయిన వైద్య, పరిపాలనా వ్యవస్థ ఇప్పుడు అవమాన భరితమవుతోంది. రూ.22 లక్షల విలువైన అత్యవసర వైద్య పరికరాలు మాయమవ్వడమే కాకుండా, వందలాది ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల ఆచూకీ కూడా తెలియకపోవడం ఈ వ్యవహారాన్ని మరింత తీవ్రమైంది. మెడికల్ కాలేజీ స్థాపన నేపథ్యంలో ఆసుపత్రి పరిపాలన మారిన తరుణంలో ఈ చోరీలు జరిగాయి అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. దీనికి ఆసుపత్రి లోపలి వ్యక్తులు సంబంధం ఉన్నాయన్న అనుమానాలు పటిష్టంగా మారుతున్నాయి. కొవిడ్ కాలంలో అత్యవసరంగా అవసరమయ్యే పరికరాల్లో ముందు వరుసలో ఉంటాయి వెంటిలేటర్లు. కేంద్ర ప్రభుత్వం 2021లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రూ.22 లక్షల నిధులు మంజూరు చేసి, రెండు అత్యాధునిక వెంటిలేటర్లు కొనుగోలు చేసింది. వీటిని హైదరాబాద్‌కు చెందిన "గ్రీన్ యాపిల్ మెడికల్ సిస్టమ్స్" అనే సంస్థ సరఫరా చేసింది. మెషీన్ల సర్వీసింగ్ బాధ్యత కూడా అదే సంస్థదే. ఈ ఏడాది మే నెలలో సర్వీసింగ్ నిమిత్తం వారు వచ్చి మిషన్లు కనిపించకపోవడంతో పెద్ద కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రిలోని ఐసీయూ, కార్డియాక్ ఐసీయూ విభాగాల్లో ఉండాల్సిన వెంటిలేటర్లకు ఎటు గమ్యమయ్యాయో తెలియకపోవడం, అది కూడా సిబ్బందికి ముందే తెలియకపోవడం, పరిస్థితి తీవ్రతను మరింత పెంచుతోంది. ఈ ఘటనపై నిపుణులు, అధికారులు అభిప్రాయపడుతున్నదేమంటే – ఇది తథ్యంగా ఆసుపత్రి లోపలి వ్యక్తుల సహకారంతో జరిగి ఉండవచ్చు. భద్రతా సిబ్బంది, సీసీ కెమెరాలు ఉన్న స్థలంలో ఇటువంటి ఖరీదైన పరికరాల చోరీ అంటే మామూలు విషయం కాదు. మేలో మిషన్లు మాయమయ్యాయని గ్రహించిన సర్వీసింగ్ సంస్థ, ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సమాచారం ఇచ్చింది. ఆయన జూన్ 19న కలెక్టర్, డీసీహెచ్ఎస్‌కు నివేదించినట్లు సమాచారం. రెండు నెలల తరువాత మాత్రమే ఈ వ్యవహారం బయట పడడం, విచారణ ఆలస్యం కావడం, అసలు వ్యవస్థపై ప్రజల్లో విస్తృత అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. వెంటిలేటర్ల పక్కన మరో పెద్ద ప్రశ్న ఇప్పుడెదుగుతోంది – ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి కరోనా సమయంలో శ్రేయోభిలాషి సంస్థలు పంపిన వందలాది ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు కూడా మాయం అయ్యాయా? అమెరికా కేంద్రంగా ఉన్న తానా, నాటా వంటి సంస్థలతో పాటు ఇతర దాతృసంస్థలు పంపిన కనీసం 500 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లలో ఇప్పుడు చాలా వాటి ఆచూకీ తెలియదట. అధికారుల వివరాల ప్రకారం కొన్ని పీహెచ్సీలకు పంపామని చెబుతుండగా, కొన్నింటిని ఇంటి దగ్గర చికిత్స పొందిన రోగులు తిరిగి ఇవ్వలేదంటున్నారు. అయితే ఇదంతా లేఖల మీద మాత్రమే ఉండి, నిజంగా ఎంత సరఫరా చేశారు, ఎంత మంది రోగులు తిరిగి ఇచ్చారు అన్నది ఇప్పటివరకు నమోదు కాకపోవడం దారుణం.

### వైద్య విధాన పరిషత్ నుండి డీఎంఈకి మార్పు - ఇదే కారణమా?

ఈ ఆసుపత్రి గతంలో వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండేది. ఇటీవలే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పడటంతో, ఈ ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి మారింది. ఈ మార్పు సమయంలోపే వెంటిలేటర్లు మాయం కావడం సాంకేతికంగా చూసినప్పటికీ, ప్రణాళికా బద్ధమైన కుంభకోణమే కావచ్చన్న అనుమానాలకు బలం చేకూరుతోంది. పరికరాల బదిలీ సమయంలో సరైన ఇన్వెంటరీ రిజిస్టర్లు లేకపోవడం, భద్రతా నిబంధనలు పాటించకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది.

### కలెక్టర్ హామీ -పూర్తి స్థాయిలో దర్యాప్తు

ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. పూర్తి స్థాయిలో విచారణ చేపడతామన్నారు. వాస్తవాల్ని బహిర్గతం చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటా మన్నారు. త్వరలోనే పోలీస్ క్రిమినల్ విచారణకూ అప్పగించే అవకాశాలు న్నాయి. అటు హెల్త్ డిపార్ట్‌మెంట్ పరంగా, ఇటు సీఎంఓవో స్థాయిలో నివేది కలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

### ఆసుపత్రిలో ఖరీదైన పరికరాలపై సమర్థమైన భద్రత ఎందుకు ఉండదు?

వెంటిలేటర్ మాయం ఘటన ఖమ్మం ప్రజలందరినీ కలిచివేసింది. ఆరోగ్య వ్యవస్థపై నమ్మకాన్ని కుదేలుచేసే ఈ రకమైన కుంభకోణాలు తీవ్రంగా ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. ఇది కేసుల విచారణ కంటే ముందుగా ప్రజా వ్యవస్థలో అవగాహన పెంపొందించాల్సిన సందర్భం. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల ప్రాణాలకు పునాది. అక్కడ జరిగే నిదానతత్వం, అవినీతి, నిర్లక్ష్యం నేరంగా పరిగణించాలి. ఈ ఘటనను దర్యాప్తుతో ముట్టడి చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ప్రజలకు భరోసా కలుగుతుంది. లేదంటే 'వెంటిలేటర్ మాయమే' కాకుండా 'వైద్యం మాయ' అయ్యే ప్రమాదముంది.

# పోడు భూముల్లో అల్లకల్లోలం

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో మళ్లీ అడవి తాలూకు అగ్గిపుల్లలు మండాయి. గురువారం కారేపల్లి మండలంలోని ఒక గ్రామ అడవి ప్రాంతం ఘర్షణావస్థకు నిలయమైంది. ఫారెస్ట్ శాఖ అధికారులు ఆక్రమణల తొలగింపు చర్యలకు దిగుతుండగా, పోడు రైతులు తమ గుడిసెలను కాపాడేందుకు ముందుకు వచ్చారు. మాటలు పదును పడ్డాయి, చేతులు నాటకం అయ్యాయి, చివరికి రాళ్లు నడి బీదిలో మాట్లాడిన ఘర్షణ కొనసాగింది. 2020లో అటవీ శాఖ అధికారుల హామీ ప్రకారం, పోడు భూములను స్వాధీనం చేసుకుని, ప్రత్యామ్నాయ భూమిని కేటాయిస్తామని చెప్పిన దాన్నిఅనుసరించి, 60 మంది రైతుల నుండి సుమారు 50 హెక్టార్ల భూమిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఐదేళ్లు గడిచినా కేటాయించిన భూమి చూపలేదు. వ్యవసాయమే జీవనాధారం అయిన ఈ పోడుదారులకు ఇప్పుడిప్పుడే భూమిలో విత్తనాలు వేసే సమయం. ఆకలి, నిస్సహాయత మధ్య పోడులో గుడిసెలు వేసుకున్నారు. అదే పోడు ఇప్పుడు మళ్లీ ఉద్రిక్తతకు కారణమైంది. ఫారెస్ట్ అధికారులు వలస వేసిన ప్రజలపై గుడిసెలు తొలగించేందుకు వచ్చిన వేళ, పోడుదారులు శాంతియుతంగా తమ హక్కులను వాదిస్తూ అడ్డుకున్నారు. కాని అధికారులు వినిపించుకోకుండా, గుడిసెను తొలగించే ప్రయత్నం చేయడంతో మహిళలు అడ్డంగా నిలబడ్డారు. మహిళా పోడుదారులపై మగ అధికారులు దౌర్జన్యానికి దిగారన్న ఆరోపణలు వెలువడ్డాయి. దీంతో రైతులు, మహిళలు మండిపడి అధికారులపై రాళ్ల దాడికి దిగారు. ప్రతిగా అధికారులు వారిని తోసినట్లు, కొట్టినట్లు ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. తారస్థాయిలో వాగ్వాదం జరిగిన అనంతరం ఫారెస్ట్ అధికారులు వెనక్కి తగ్గినా, రైతులు



మాత్రం తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ఘర్షణ అనూహ్యమేమీ కాదు. గత మూడేళ్లుగా ఈ ప్రాంతంలో అడవి హక్కుల విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. 2020లో ప్రభుత్వం ఇచ్చిన హామీ తరువాత, ప్రతి వేసవికాలం వచ్చిందంటే పోడు రైతులు తాము పండించుకునే గడ్డకోసమే అడవిలోకి వెళ్లే పరిస్థితి. కానీ ఫారెస్ట్ శాఖ మాత్రం ప్రతి సంవత్సరం ప్లాంటేషన్ పేరుతో తమ అధికారాన్ని వినిపిస్తూ పోతుంది. ఎటూ కాదు %-% పూర్తిగా అధికారిక నిర్ణయం లేదు, ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు లేదు. రైతుల గుండెల్లో కరిగిపోతున్న ఈ నిరీక్షణ పోరాటంగా మారడం సహజమే. ఘర్షణ సమాచారం అందుకున్న వెంటనే, ప్రజాసంఘాల నాయకులు కే. నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర్ శోభన్నాయక్ లు అక్కడికి చేరుకుని, ఇరు వర్గాలను శాంతిపరచే ప్రయత్నం చేశారు. కానీ, అధికారుల మొండితనంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమయ్యింది. స్థానిక ఎస్సై బీ. గోపి సంఘటన స్థలానికి చేరుకుని చర్చలు జరిపారు. రెండు రోజుల గడువు ఇచ్చారు. ఇంతవరకూ ప్రకాశవంతమైన పరిష్కారం కనబడటం లేదు. పోలీసుల సమన్వయంతో ఇరువర్గాలు తాత్కాలికంగా వెనక్కి తగ్గినా, సమస్య మాత్రం అక్కడే మిగిలిపోయింది. ప్రకృతి గర్భంలో సహజంగా పెరిగే వృక్షజాలం, జంతుజాలానికి నిలయం. కానీ అదే ప్రకృతి వనరులను కాపాడే ప్రజలే నెట్టుకొస్తే, వాళ్ల కష్టాలు గాలికి వదిలేస్తే, అభివృద్ధి పేరుతో దౌర్జన్యం చేస్తే... అది న్యాయమా? 150 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో ఉండే సతత హరిత వనాలలో పోడు సాగు జీవనాధారం. కానీ ఇప్పుడు అదే అడవి పోడు రైతులకు బాధగా మారింది. ప్లాంటేషన్ పేరుతో, అభివృద్ధి పేరుతో ప్రజల భూముల్ని లాక్కుని, వారికి ప్రత్యామ్నాయం చూపకుండా అధికార యంత్రాంగం వ్యవహరిస్తే, నెమ్మదిగా ప్రజాస్వామ్య యంత్రాంగం పటాపంచలవుతుంది. ఈ ఘటనలో ఉన్నది భౌతిక ఘర్షణ మాత్రమే కాదు. ఇది ప్రజల ఆకలి, దౌర్జన్యం, హక్కుల మధ్య ఒక సంక్షోభానికి రూపం. ప్రభుత్వ హామీలను నమ్మిన పోడుదారులు, దారిలో తట్టుకుని నిలబడుతున్నారు. ఇటు అధికారుల విధులను తప్పనిసరిగా నెరవేర్చాలనే తపన. అయితే మానవతా దృక్పథంతో, న్యాయవిధానాల ప్రకారం వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదే. ఇది శాశ్వత పరిష్కారం దిశగా మారకపోతే, రేపటి ఘర్షణలు మరింత తీవ్రమవుతాయి.

## బస్తీ దవఖాన డాక్టర్లు సేవలలో నిర్లక్ష్యం వద్దు



**ఖమ్మం, మహా:** బస్తీ దవఖానాల్లో పనిచేస్తున్న వైద్యులు ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి స్పష్టం చేశారు. జిల్లా డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. చందు నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం ఐడిఓసి ప్రాంగణంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బస్తీ డాక్టర్లకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె ముఖ్యంగా ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం బస్తీ దవఖానాల ఏర్పాటుకు ముందుకొచ్చిందని పేర్కొన్న డా. కళావతిబాయి%ా% ఓపీ సేవలు, ప్రాథమిక రోగ నిర్ధారణ, గర్భిణులు, బాలింతల పరీక్షలు, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్, టీకాలు, రక్తహీనత, షుగర్, బీపీ, క్యాన్సర్ వంటి పరీక్షల నిర్వహణ, ఇతర ప్రాథమిక వైద్య చికిత్సలు అన్నింటినీ సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పిల్లలు, కిశోరులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పునరుత్పత్తి వయస్సు గల మహిళలు వంటి ఆరు కీలక వర్గాల్లో రక్తహీనతను నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన "అనీమియా ముక్త భారత్" కార్యక్రమంలో భాగంగా బస్తీ దవఖానాల్లో ప్రత్యేకంగా దృష్టిసారించాలని పేర్కొన్నారు. రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన తక్షణ చికిత్సలు కల్పించాలన్నారు. "ఈ లక్ష్యాలను చేరుకోలేకపోతే, బాధ్యత వహించాల్సింది మిమ్మల్నే అవుతుంది" అంటూ ఆమె డాక్టర్లను హెచ్చరించారు. పజల నుంచి ఫిర్యాదులు వస్తే సంబంధిత డాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆమె హితవు పలికారు. బస్తీ దవఖానాల నిర్వహణపై జిల్లా ప్రోగ్రాం అధికారులు తరచూ సందర్శించి, సేవలను పరిశీలిస్తున్నారని తెలిపారు. అందువల్ల ప్రతి డాక్టర్ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. చందు నాయక్‌ను, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.గా నియమించడంతో, బస్తీ డాక్టర్లు ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. "డా. చందు నాయక్ నియామకం వల్ల ఆరోగ్యశాఖకు గణనీయమైన బలం చేకూరింది. వారి నైపుణ్యం, నిబద్ధత ఖమ్మం ప్రజలకు ఎంతో ఉపయుక్తమవుతుంది. రాష్ట్ర స్థాయిలోనూ మన జిల్లా వైద్య సేవలు ముందు వరసలో నిలబడతాయి" అంటూ డా. కళావతిబాయి అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో డెమో సుబ్రహ్మణ్యం, స్టాటిస్టికల్ ఆఫీసర్ నవీన్, ఎన్.హెచ్.ఎం.డి.పి.ఎం. దుర్గ, బస్తీ డాక్టర్లు పాల్గొన్నారు.



